క్లుప్తంగా

ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆడపిల్లల చదువు ప్రాముఖ్యతను, సేవ్ చైల్డ్ కార్యక్రమాన్ని విద్యార్థినులు నాటకం ద్వారా ప్రదర్శించారు. వలంటీర్లు స్వచ్ఛభారత్ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీరాం, ప్రభాకర్, రవిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారి కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

హాస్టల్ సమస్యల్ని పరిష్కరించాలి



నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో ఎస్సీ సంక్షేమ వసతి గృహాల సమస్యలను పరిష్కరించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నాయకులు కోరారు. ఈమేరకు వారు మంగళవారం ఎస్సీ సంక్షేమశాఖ అధికారిణి నిర్మలకు వినతిపత్రం అందించారు. నాయకులు మహేష్, శివ, వేణు, ఆశీర్వాదం, మారుతీ, కృష్ణ ఉన్నారు.

నిబంధనలు మార్చాలి



నిజామాబాద్‌అర్బన్: రేషనలైజేషన్ ఉత్తర్వులు మార్చాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ధర్మేందర్ డిమాండ్ చేశారు. స్టేట్ టీచర్స్ యూనియన్ సభ్యత్వ నమోదులో భాగంగా మంగళవారం ఆయన వివిధ పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయులతో మాట్లాడారు. అశాస్త్రీయమైన రేషనలైజేషన్ ఉత్తర్వులను అమలు చేయకూడదన్నారు. సంఘ ప్రతినిధులు శ్రీకాంత్, వాసు, గంగా కిషన్, రత్నాకర్, బున్ని గంగాధర్, శ్రవణ్ పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించి నమోదు చేయాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రశస్త యాప్‌లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి నమోదు చేయాలని నిజామాబాద్ ఎంఈవో సేవ్లా నాయక్ సూచించారు. నగర శివారులోని బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం ఆయన ప్రశస్త యాప్‌పై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాప్‌ను ఉపయోగించే విధానంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నిజామాబాద్ సిటీ: ప్రభుత్వం హమాలీ మిల్ వర్కర్స్‌కు ఉపాధితో కూడిన సమగ్ర చట్టం, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రగతిశీల కూరగాయల వ్యవసాయ మార్కెట్ హమాలీ వర్కర్స్ అధ్యక్షులు మోహన్ కోరారు. జిల్లా కేంద్రంలోని శ్రద్ధానంద్‌గంజ్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ఈనెల 30న ఛలో హైదరాబాద్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రభుత్వం హమాలీల సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు గంగాధర్, మల్లేష్, కుంటయ్య, శ్రీనివాస్, వీరయ్య, అంజి, రమేష్, విజయ్, అమీర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలను చెల్లించాలి



నిజామాబాద్ సిటీ: గ్రామ పంచాయతీల్లో పని చేసే సిబ్బందికి వేతనాలు కొన్ని నెలలుగా రావడం లేదని, వెంటనే ప్రభుత్వం వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ సిబ్బంది విస్తృత సమావేశం నిర్వహించారు. నూర్జహాన్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. నాయకులు జంగం గంగాధర్, గణేష్, వంశీ,రమేష్, హకీమ్, అనురాధ,విజయ, గంగమ్మ ఉన్నారు.

రసవత్తరంగా క్రీడాపోటీలు



జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి క్రీడా పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. మంగళవారం సబ్ జూనియర్ వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలను పూర్తి చేశారు.

కొనసాగుతున్న స్వచ్ఛతా హీ సేవ



నగరంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఎన్‌సీసీ క్యాడెట్లు



గంజ్‌లో రోడ్లను శుభ్రపరుస్తున్న పారిశుధ్య సిబ్బంది

నిజామాబాద్ సిటీ: నగరంలో మున్సిపల్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని గాయత్రినగర్, గంజ్ ప్రాంతంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. పనులను క్షేత్రస్థాయిలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శంకర్ పర్యవేక్షించారు. గాయత్రినగర్‌లో, గంజ్‌లో రోడ్లను కార్మికులు శుభ్రంచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు ఉన్నారు.

నిజామాబాద్‌నాగారం: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు మున్సిపల్ ఉద్యోగులతో కలిసి కంఠేశ్వర్ ఆలయ ప్రాంగణంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ, ర్యాలీలు నిర్వహించారు. అధికారులు రామస్వామి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేను పక్కాగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రాజేంద్రకుమార్

సిరికొండ: ఓటరు జాబితాలో సవరణల కోసం చేపట్టిన ఇంటింటి సర్వేను పక్కాగా నిర్వహించాలని ఆర్డీవో రాజేంద్రకుమార్ ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో మంగళవారం ఆయన ఓటరు జాబితాపై బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, చనిపోయిన వారి పేర్లను తొలగించడం లాంటివి ఈ నెల 26లోగా పూర్తి చేయాలని తెలిపారు. తహసీల్దార్ రవీంధర్‌రావు, ఉప తహసీల్దార్ ప్రవీణ్, ఎమ్మార్వై గంగారాజం, ఏఆర్ఐ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి



నిజామాబాద్‌అర్బన్: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ అన్నారు. నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి, అబ్దుల్ రఫీక్, గంగారత్నం, వినయ్ కుమార్, వెంకటరమణ, నాగజ్యోతి, నరేష్ కుమార్, రజిత, సుధాకర్, దస్తప్ప తదితరులు ఉన్నారు.

మెగా మెంబర్‌షిప్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

మోపాల్: దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బీజేపీ జాతీయ కమిటీ పిలుపు మేరకు బుధవారం చేపట్టే పార్టీ మెగా మెంబర్‌షిప్ డ్రైవ్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కామారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బాణాల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని నర్సింగ్‌పల్లిలో మంగళవారం బీజేపీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేశారు. లక్ష్మారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ.. ప్రతి బూత్‌లో 100 మంది సభ్యత్వం పూర్తి చేసేలా ప్రతి కార్యకర్త పని చేయాలని తెలిపారు. పానుగంటి సతీష్‌రెడ్డి, పద్మారెడ్డి, ద్యాప రవికుమార్, శ్రీనివాస్ యాదవ్, నరేందర్, గంగాధర్ యాదవ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దులు గుర్తించండి



జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లి గ్రామ శివారులో గత కొంతకాలంగా వివాదాస్పదంగా ఉన్న భూమిలో సరిహద్దులు గుర్తించి సమస్య పరిష్కరించాలని మునిపల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మంగళవారం తహసీల్దార్ కిరణ్మయికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు విన్నవించారు. మునిపల్లి రెవెన్యూ శివారులోని 178, 179, 181 సర్వే నెంబర్లలోని భూమిపై గత పదేళ్లుగా మునిపల్లి గ్రామస్తులకు అంకాపూర్‌లోని కొందరు వ్యక్తులకు మధ్య వివాదం కొనసాగుతోంది. ఈక్రమంలో ఉన్నతాధికారులు స్పందించి వెంటనే హద్దులు గుర్తించి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. తహసీల్దార్ స్థలాన్ని పరిశీలించి, ఈ విషయంలో సర్వేయర్ ఏడీకి రాతపూర్వకంగా రాస్తానని తెలిపారు. నాయకులు సాయరెడ్డి, అనంత్‌రెడ్డి, చిన్న సాయరెడ్డి, హుస్సేన్, రాజారెడ్డి ఉన్నారు.

సొసైటీ మహాజన సభ



సిరికొండ: మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం మహాజన సభ నిర్వహించారు. పెద్దవాల్గోట్, కొండూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గోదాముల ప్రారంభానికి అయిన ఖర్చు వివరాలను రూ.లక్షల్లో నమోదు చేయడంపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సస్పెండ్ అయిన సీఈవో, రాజీనామా చేసిన సీఈవోలు తమ సొంతానికి డబ్బులు వాడుకున్నారని, వాటిని ఎందుకు రికవరీ చేయడం లేదని రైతులు ప్రశ్నించారు. చైర్మన్ గంగాధర్ మాట్లాడుతూ.. డబ్బులు రికవరీకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వైస్ చైర్మన్ నర్సయ్య, డైరెక్టర్లు సంతోష్‌రెడ్డి, నర్సింహరెడ్డి, చిన్నారెడ్డి, బాబన్న, శ్రీలత, ఏవో నర్సయ్య, ఇంచార్జి సీఈవో గిరిధర్, రైతులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘం మహాజన సభ

సిరికొండ: మండల కేంద్రంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం తృతీయ మహాజన సభ మంగళవారం నిర్వహించారు. నాబ్కాన్స్ కోఆర్డినేటర్ థామస్ మోడీ మాట్లాడుతూ.. సంఘంలోని సభ్యులందరు ఏకంగా ఉండి మనం పండించే పంటలతో మనమే వ్యాపారం చేసుకోవడమే ఈ సంఘం ఉద్దేశమని తెలిపారు. సంఘ సభ్యులకు సర్టిఫికెట్లను అందచేశారు. చైర్మన్ శ్రీనివాస్, ఏవో నర్సయ్య, వైస్ చైర్మన్ నరేష్, డైరెక్టర్లు, సీఈవో రవిశంకర్, సభ్యులున్నారు.

నిధులు మంజూరు చేయండి



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం భవనం నిర్మాణం కోసం రూ.10లక్షలు నిధులు మంజూరు చేయాలని సంఘ సభ్యులు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సీడీపీ నిధులు రాగానే మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నాయకులు షాదుల్లా, శక్కరికొండ సాగర్, రామకృష్ణ, లింబాద్రి, హరీష్, బాజేందర్, దేవేందర్, గంగాధర్, శేఖర్, మోహన్, సాయినాథ్, సాయిలు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మరమ్మతులు



మోపాల్: మండలంలోని ముదక్‌పల్లి నుంచి బాడ్సి వెళ్లే రోడ్డులో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిపై విద్యుత్ తీగలు కిందకు ఉండటంతో డీఈ రమేష్, ఏఈ బాబా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం మరమ్మతులు చేపట్టారు. బ్రిడ్జికి ఇరువైపులా 2 కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి తీగల ఎత్తు పెంచారు.

క్రీడాకారులకు అభినందన



నిజామాబాద్ నాగారం: ఉస్మానియా యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన తెలంగాణ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చూపి, జాతీయ స్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్స్ టోర్నీకి ఎంపికయ్యారు. ఈసందర్భంగా క్రీడాకారులను మంగళవారం నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రత్నాకర్ నరాల, రాజాగౌడ్ అభినందించారు. కపిల్, రహన్, ఉమా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ దినోత్సవం

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో మంగళవారం సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమాజ్ వ్యవస్థాపకులు జ్యోతిరావుపూలే, సావిత్రిబాయిపూలే చిత్రపటాలకు ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నూతన కార్యవర్గానికి సన్మానం



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం పీఆర్టీయూ నూతన కార్యవర్గాన్ని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మండలాధ్యక్షుడు వెంకటరాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్, కార్యవర్గ సభ్యులు ప్రసన్నకుమార్, సత్యనారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అంకం నరేష్, హెచ్ఎం శశికళ తదితరులు ఉన్నారు.

మేరు సంఘ నాయకుడికి..

నిజామాబాద్‌నాగారం: జిల్లా మేరు సంఘం నాయకుడు కొట్టూర్ చంద్రకాంత్‌ను మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ టీబీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కొట్టూర్ సన్మానించారు. దుర్గారావు, కీర్తి యుగేందర్, రియాజ్, నాయుడు సత్యనారాయణ, శ్వేతబలమ్మ పాల్గొన్నారు.

కర్ణాటకలో జెడ్పీ మాజీ చైర్మన్ పర్యటన

నిజామాబాద్ రూరల్: స్టడీ టూర్‌లో భాగంగా కర్ణాటకలోని సుబ్రమణ్యస్వామి ఆలయాన్ని మంగళవారం జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు దర్శించుకొని, కేసీఆర్ మళ్లీ సీఎం కావలని కోరారు. అలాగే పర్యాటక ప్రదేశాలను సందర్శించినట్లు తెలిపారు. రాంకిషన్‌రావు, దఫేదార్ రాజు, ప్రభాకర్‌రెడ్డి,నర్సింగ్‌రావు, లక్ష్మారెడ్డి, పోతన్‌రావు, సూదం రవిచందర్, వెంకట్రావు, సురేష్, గంగాధర్ ఉన్నారు.

పాఠశాలకు విరాళం

మోపాల్: మండలంలోని కంజర్ జెడ్పీహెచ్ఎస్‌లో సబ్‌మెర్సిబుల్ పంపు కొనుగోలు కోసం అరోమా కిచెన్ రెస్టారెంట్ యజమాని జాలిగం మధుసూదన్ వర్మ రూ.12వేల విరాళాన్ని మంగళవారం హెచ్ఎం గోపాలచారికి అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొరటాలకు ఘన నివాళి

నిజామాబాద్ సిటీ: నగరంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం పార్టీ నాయకుడు కొరటాల సత్యనారాయణ శతజయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీనేతలు కొరటాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు పెద్ది వెంకట్రాములు, రమేష్ బాబు, నూర్జహాన్, శంకర్ గౌడ్, సన్నే సాబ్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా, విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ నరేష్, శ్రీనివాస్, మోహన్, మల్లేశ్ ఉన్నారు.

దంత వైద్యశిబిరం

నిజామాబాద్‌అర్బన్: కంఠేశ్వర్‌లోని ప్రభుత్వ వసతి గృహం(సి)లో మంగళవారం లయన్స్ సహారా, లయన్స్ ఇంటర్నేషనల్–320డీ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు కొండ అమర్‌నాథ్ విద్యార్థినులకు దంతపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. నరసింహరావు, ధనుంజయరెడ్డి, సుజనప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.


శిక్షణలో పాల్గొన్న ఎస్ఈ

సిరికొండ: మండలంలోని గడ్కోల్ రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన మంచి నీటి సహాయకుల శిక్షణలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. సహాయకుల విధుల గురించి వివరించారు.

అక్రమంగా ఇసుక తరలింపు

సిరికొండ: మండల కేంద్రానికి సమీపంలోగల పొలాల్లో వేసిన ఇసుకను కొందరు అక్రమార్కులు అక్రమంగా తరలిస్తున్నారు. ప్రభుత్వ పనుల పేరు చెప్పి మంగళవారం పట్టపగలే ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను యథేచ్ఛగా తరలించారు.

విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంచింది పీడీఎస్‌యూ



తెయూ(డిచ్‌పల్లి) : విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంచి పోషించే బలమైన పాత్రను ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నిర్వహించిందని తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పున్నయ్య అన్నారు. తెయూ పరిపాలనా భవనం వద్ద మంగళవారం పీడీఎస్‌యూ యాభై ఏళ్ల స్వర్ణోత్సవ సభల పోస్టర్లను ఆవిష్కరించారు. పున్నయ్య మాట్లాడుతూ.. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఈ నెల 30న జరిగే పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు కర్క గణేష్, అనిల్, నిఖిల్, మహిపాల్, శివకుమార్, రాజేశ్వర్, రాజేష్ పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు పాటించాలి





కాలూరులో వరిపొలాలను పరిశీలిస్తున్న అధికారులు.. రామడుగు గ్రామంలో..

నిజామాబాద్ రూరల్: వరి పంటలో తెగుళ్ల నివారణకు అన్నదాతలు తగిన జాగ్రత్తలు పాటించాలని ఏవో జాదవ్ హీరా అన్నారు. మండలంలోని కాలూర్ శివారులోని వరిపొలాలని మంగళవారం వారు పరిశీలించారు. పంటలో ఎండాకు తెగులు గమనించినట్లయితే నత్రజని ఎరువులు పైపాటుగా వేయటం తాత్కాలికంగా నిలిపివేయాలన్నారు. నివారణకు ప్లాంటామైసిన్ లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రా ఒక లీటర్ నీటిలో కలిపి వారం వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలన్నారు. సుడి దోమ ఆశించినట్లయితే డైనోటిఫ్యూరోన్ 0.4 గ్రా లేదా పైమెట్రోజోన్ 0.6 గ్రా లేదా ట్రిఫ్లమెజాఫెరిన్ 0.47 మి.లీ ఒక లీటర్ నీటిలో కలిపి మొక్క మొదళ్ల వద్ద పిచికారి చేయాలని తెలిపారు. ఏఈవో స్వాతిలత, రైతులు అడేందర్ ఉన్నారు

పంటల పరిశీలన

ధర్పల్లి: మండలంలోని రామడుగు గ్రామంలో వరి పొలాలను ఏవో వెంకటేష్ మంగళవారం పరిశీలించారు. వరిలో దోమపోటు, బ్యాక్టీరియాలు, ఎండాకు తెగులు, కంకినల్లి గమనించినట్లు ఏవో తెలిపారు. వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. ఏఈవో మనోజ్, రైతులు ఉన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



అమ్రాబాద్‌లో మాట్లాడుతున్న అధికారులు



మల్లాపూర్ గ్రామంలో..

మోపాల్: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అర్బన్ సీడీపీవో నందిని పేర్కొన్నారు. మండలంలోని అమ్రాబాద్‌లో మంగళవారం బోర్గాం(పి) సెక్టర్ అంగన్‌వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో ఏడో జాతీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. నందిని మాట్లాడుతూ.. సూపర్‌వైజరీ సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం, అతి తీవ్ర లోప పోషణ, పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ స్వామి సులోచన, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సీతాకుమారి, సమీనా బేగం, స్వరూప, పంచాయతీ కార్యదర్శి స్వరూప, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలో..

ఇందల్వాయి:మండలంలోని మల్లాపూర్, లోలం గ్రామాల్లో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం మహిళలకు, గర్భిణులకు పోషకాహారం ప్రాముఖ్యతపై అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. మహిళలు, గర్భిణులు సరైన పోషకాహారం తీసుకుంటే రోగాల బారిన పడకుండా ఉండటమే కాకుండా ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనివ్వవచ్చన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభ, సిబ్బంది గంగలక్ష్మి, పద్మలత, ఆశావర్కర్‌సరోజ పాల్గొన్నారు.

నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్‌కు శుభాకాంక్షల వెల్లువ





ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు.. మాజీ మేయర్ అకుల సుజాత

సుభాష్‌నగర్/ఇందల్వాయి: నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన ముప్ప గంగారెడ్డిని మంగళవారం పలువురు నాయకులు కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, కార్పొరేటర్ గడుగు రోహిత్, జావిద్ అక్రమ్, వరదబట్టు వేణురాజ్, కోర్వ గంగాధర్, సాలుగారి సాయిలు, ప్రవీణ్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాకేష్, సతీష్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, రొడ్డ రాజ్, కన్నీరాం, శంకర్ నాయక్, ఇందల్వాయి కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. అంతకుముందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాట్‌పల్లి నగేష్‌రెడ్డిని ముప్ప గంగారెడ్డి తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



ఇందల్వాయి కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో..

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్స్‌డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	76,500	వెండి (కిలో)	92,500
22 క్యారెట్స్	70,585		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	45	70	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	60	90	దోసకాయ	40	60
దొండకాయ	40	60	ఆలుగడ్డ	40	60
బీర్నిసుకాయ	60	90	గోబిగడ్డ	25	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	60	80
వంకాయ	40	60	బీట్‌రూట్	45	75
పాలకూర	60	100	కరివేపాకు	50	75
మెంతికూర	90	140	చామగడ్డ	50	75
కొత్తిమీర	60	90	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	35: చిన్నకథ కాదు (తెలుగు)-4.30, మత్తు వదలరా(తెలుగు)- 7.20 10.25
స్క్రీన్-2	సరిపోదా శనివారం (తెలుగు) - 1.30 7.25
స్క్రీన్-3	ట్రాన్స్‌ఫార్మర్స్ (ఇంగ్లీష్ 3డీ) - 11.00, 4.40, 10.35, ప్రేమనగర్ (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫైలం పిలగా(తెలుగు)-1.15, మత్తు వదలరా-2-4.00,7.00, 10.00
స్క్రీన్-2	ట్రాన్స్‌ఫార్మర్స్ వన్(3డీ ఇంగ్లీష్) - 11.00, 4.35, యుద్ర (హిందీ) - 1.30, 7.05, స్త్రీ - 2 (హిందీ) - 10.10
స్క్రీన్-3	35 : మత్తువదలరా-2 -1.15, సరిపోదా శనివారం - 4.15 10.30, తుంబడ్ (హిందీ) - 7.50
స్క్రీన్ -4	టిక్లెట్స్ (తెలుగు)-9.55, తుంబడ్(హిందీ) - 12.35, యుద్ర(హిందీ)-3.15, ప్రేమాభిషేకం-6.20, ప్రేమనగర్(తెలుగు)-10.10
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	మత్తువదలరా-2 (తెలుగు)
నటరాజ్	యుద్ర (హిందీ)
విజయ్	ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)